

రంజాన్ వేళలు
ఇఫ్తార్: 6:34 (ఆదివారం సాయంత్రం)
సహర్: 4:55 (సోమవారం ఉదయం)

ఆంధ్రజ్యోతి బంపర్ డ్రా

- మొదటి విజేత రామకృష్ణ
- ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న మస్తాన్, ప్రభాకర్‌రావు
- మరో వంద మందికి ప్రోత్సాహక బహుమతులు
- బంపర్‌డ్రాలో పాల్గొన్న డీఎస్పీ వెంకటేశ్వర్లు
- విజేతలకు అభినందనలు.. పాఠకులను ప్రోత్సహించడం గొప్ప విషయం



డ్రా తీసి కూపన్‌ను చూపుతున్న మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, చిత్రంలో ఆంధ్రజ్యోతి యూనిట్ హెచ్‌వోడీలు, సిబ్బంది

మహబూబ్‌నగర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి నిర్వహించిన బంపర్ డ్రా విజేతగా కె.రామకృష్ణ నిలిచారు. ఆంధ్రజ్యోతి పాఠకుల నుంచి ఏటా మూడు నెలల కూపన్లు సేకరించి, బంపర్ డ్రా నిర్వహిస్తుంది. 22వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్‌నగర్ ఎడిషన్ కార్యాలయంలో నిర్వహించిన బంపర్ డ్రాకు మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్రజ్యోతి సిబ్బంది, పాఠకుల సమక్షంలో డ్రా తీశారు. మొదటి బహుమతిని గద్వాల జిల్లా అయిజకు చెందిన కె.రామకృష్ణ గెలుచుకోగా, ద్వితీయ బహుమతిని గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన ఎండీ మస్తాన్, తృతీయ బహుమతిని నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరుకు చెందిన ప్రభాకర్‌రావు గెలుచుకున్నారు. విజేతలకు డీఎస్పీ ఫోన్ చేసి, అభినందనలు తెలిపారు. మొదటి బహుమతిగా మోటార్ సైకిల్, ద్వితీయ బహుమతిగా 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, తృతీయ బహుమతిగా 32 ఇంచుల ఎల్ఈడీ టీవీ ఇవ్వనున్నారు. వీరితోపాటు 100 మందిని ప్రోత్సాహక బహుమతులకు ఎంపిక చేశారు. ప్రోత్సాహక బహుమతులుగా గృహోపకరణ వస్తువులను అందించనున్నారు.

పాఠకులను ప్రోత్సహించడం అభినందనీయం: డీఎస్పీ

ఆంధ్రజ్యోతి ఏటా పాఠకుల నుంచి కూపన్లు సేకరించి, బంపర్‌డ్రా నిర్వహించి విజేతకు విలువైన బహుమతులను అందించడం అభినందనీయమని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. 22 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాఠకులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. 'ఆంధ్రజ్యోతి'కి మార్కెట్‌లో ఓ బ్రాండ్ ఉన్నదని, ఎంతోమంది పాఠకుల అభిమానం చూరగొన్నదని పేర్కొన్నారు. విజేతలకు అభినందనలు తెలిపారు. సంచలనాత్మక కథనాలు, వార్తలతో 'ఆంధ్రజ్యోతి' ఎప్పటికీ పాఠకులు, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకుందన్నారు. అనంతరం 'ఆంధ్రజ్యోతి' సిబ్బంది డీఎస్పీ వెంకటేశ్వర్లును సత్కరించారు. కార్యక్రమంలో

(మిగతా 6లో..)



లక్కీ డ్రాలో ఎంపికైన విజేతకు ఫోన్లో శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ

సంతోషంగా ఉంది



అయిజలో సీడ్ దుకాణం నిర్వహిస్తున్న నేను మూడేళ్లుగా 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక చదువుతున్నాను. బంపర్ డ్రాలో మొదటి బహుమతిని గెలుచుకోవడం సంతోషంగా ఉంది. ఎన్నో సంచలన వార్తలతో 'ఆంధ్రజ్యోతి' ప్రజల మన్ననలను పొందుతోంది. ఇదే ఒరవడిని కొనసాగించాలి.

- కె.రామకృష్ణ, అయిజ, మొదటి బహుమతి విజేత

ఆంధ్రజ్యోతికి ప్రత్యేక స్థానం



'ఆంధ్రజ్యోతి' దినపత్రికకు పాఠకులలో ప్రత్యేక స్థానం ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే నేను కొన్నేళ్లుగా ఈ పత్రికను చదువుతున్నాను. ఎన్నో మంచి మంచి కథనాలు, వార్తలతో ప్రజలకు చేరువవుతోంది. నిజాన్ని నిర్భయంగా రాసే దమ్మున్న పత్రిక. నాకు బంపర్ డ్రాలో ద్వితీయ బహుమతి రావడం ఆనందంగా ఉంది.

- ఎండీ మస్తాన్, గద్వాల, ద్వితీయ బహుమతి విజేత

రుణపడి ఉంటా



'ఆంధ్రజ్యోతి'కి పాఠకుల్లో మంచి పేరుంది. తృతీయ బహుమతి గెలుచుకోవడం సంతోషంగా ఉంది. 'ఆంధ్రజ్యోతి'కి రుణపడి ఉంటా. చాలా రోజుల నుంచి 'ఆంధ్రజ్యోతి' పాఠకుడినైన నాకు బహుమతి రావడం చాలాసంతోషంగా ఉంది.

- ప్రభాకర్‌రావు, రిటైర్డ్ వీఆర్‌వో, మంగనూరు, నాగర్‌కర్నూల్ జిల్లా, తృతీయ బహుమతి విజేత



రైతులు స్వాధీనం చేసుకుని సాగు చేస్తున్న ప్లాట్ల స్థలం

రియల్ మాయ

- కష్టమర్లను బురిడీ కొట్టిస్తున్న రియల్టర్లు
- గ్రామీణ మధ్యతరగతి వారే టార్గెట్
- 10 శాతం స్థలాలను సైతం ప్లాట్లుగా మార్పు
- రికార్డుల్లోనే అప్రూవల్.. అంతా సర్వమంగళం

కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రంగురంగుల బ్రోచర్లపై ఆకర్షణీయమైన వసతులు చూపిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలను మోసం చేస్తున్నారు. పాతికేళ్ల క్రితం వేసిన వెంచర్లంటూ పంటపొలాల్లో ప్లాట్లు చూపి డీటీసీపీ లేఅవుట్ అని అమాయకులకు అంటగట్టి సొమ్ముచేసుకుంటున్నారు. ఈ రియల్ మాయ సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూరులో విచ్చలవిడిగా సాగుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. అలంపూరు చౌరస్తా మూడు రాష్ట్రాలను కలిపే ప్రధాన కూడలి కావడంతో ఇక్కడ సుమారు 100కి పైగా వెంచర్లు ఏర్పాటు చేసి 10శాతం స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

- అలంపూరు చౌరస్తా, ఆంధ్రజ్యోతి

నిలిచిన ఇసుక అక్రమ రవాణా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉప్పునుంతల, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం పెద్దాపూర్, మొల్గర గ్రామా ల సమీపంలోని దుందుభీ వాగులో ఇసుక అక్రమ రవాణాపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం 'దుందుభీ లూటీ' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా యంత్రాంగం స్థానిక పోలీసులు శనివారం దుందుభీని పరిశీలించారు. అ క్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్‌ల యజమానులను హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై అధికారులు స్పందించడంతో దుందుభీ పరిసర ప్రాంతాల రైతులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు మూన్నాళ్ల ముచ్చటగా కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

భూ కబ్జాదారులపై కొరడా!

- వనపర్తిలో జరిగిన భూ కబ్జాలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



అసెంబ్లీలో వనపర్తి సమస్యలను ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 22: పెబ్బేరు సంత, వనపర్తిలో దేవాలయ భూముల కబ్జా, అలంపూర్ మానపాడులో కృష్ణా నదిని కబ్జా చేసిన కబ్జాదారులపై హైడ్రా కొరడా విదిల్చాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం అసెంబ్లీలో ప్రస్తావించారు. శాసన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వనపర్తి, అలంపూర్‌లలో జరిగిన భూ కబ్జాదారుల భరతం పట్టేందుకు హైడ్రాను ఒక్కసారి వనపర్తికి పంపాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. మార్చి నెలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే ఇన్‌కం ట్యాక్స్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని, హైదరాబాద్‌లో ఇచ్చిన ఓటీఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు, మునిసిపాలిటీలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తు మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని, వీటితో పాటు పలు అంశాలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.

ప్రశాంతంగా పది పరీక్షలు

7

నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి కృషి చేస్తా

6

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి



రెవెన్యూ గ్రామానికో.. పాలనా అధికారి..!

- వీఆర్‌వోల స్థానంలో జీపీవోల నియామకానికి ఉత్తర్వులు
- గద్వాల జిల్లాలోని 255 జీపీల్లో 196 రెవెన్యూ గ్రామాలు

అయిజటౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి):రెవెన్యూ వ్యవస్థను గ్రామస్థాయి నుంచే పటిష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వీఆర్‌వో వ్యవస్థను రద్దుచేసి అందులో పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఇతర శాఖల్లో విలీనం చేసింది. అప్పటి నుంచి గ్రామీణ రైతులకు తమ పంటపొలాలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం ఏ అధికారి వద్దకు వెళ్లాలో తెలియక కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ స్థాయిలోనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఉద్యోగులను నియమించాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'గ్రామ పాలనా అధికారి' అనే పేరుతో ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమించేందుకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

గద్వాల జిల్లాలో ఇలా...

జోగుళాంబ గద్వాల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా పంచాయతీల పరిధిలో 196 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గతంలో వీఆర్‌వోలుగా పనిచేసి వివిధ శాఖల్లో కొనసాగుతున్న ఉద్యోగుల నుంచి కూడా జిల్లా అధికారులు దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి పంపారు. దాదాపు మూడేళ్లుగా గ్రామాల్లో వివిధ రకాల భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు లేక ఇబ్బందులు పడ్డారు. నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో స్థానికంగానే రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

అధికారులను నియమించటం మంచిదే



గ్రామాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమించటం చాలా సంతోషం. చదువురాని రైతులు ఇన్నాళ్లు భూముల సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులను నియమించి పొరపాట్లకు తావు లేకుండా చూస్తే బాగుంటుంది.

తిరుపతన్న, ఉప్పల గ్రామం, అయిజ మండలం

త్వరలోనే నియమిస్తాం



ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించుకునేందుకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గద్వాల జిల్లాలో 196 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. అవసరమైతే పెద్ద గ్రామాలకు అదనంగా మరో అధికారిని నియమించుకునే వెసలు బాటు ఉండొచ్చు. నిబంధనల మేరకు నియామకాలు ఉంటాయి.

- లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్, గద్వాల

మందకొడిగా వసూలు..

- మునిసిపాలిటీలో జోరు తగ్గిన ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు
- రూ. 44 లక్షల డిమాండ్‌కు గాను రూ. 18 లక్షలే రాబడి
- మరో వారం రోజుల్లో ముగియనున్న ఆర్థిక సంవత్సరం
- నేటికి 36 శాతమే వసూలు



ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకొని ఫంక్షన్ హాల్‌కు తాళం వేస్తున్న సిబ్బంది (ఫైల్)

వనపర్తి టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణాల్లోని వ్యాపారులు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ అనుమతులను పొందాలి. ఈ విధానం వల్ల వ్యాపారులకు మేలు జరగడమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుంది. ఇదే ప్రక్రియ అన్ని మునిసిపాలిటీల్లో అమలు చేస్తున్నారు. వనపర్తి మునిసి పాలిటీలో ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల మందకొడిగా సాగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో వారం రోజుల్లో ముగియనుండగా వసూళ్ల మాత్రం నేటికి 36 శాతమే చేశారు. కానీ మునిసిపల్ అధికారులు మాత్రం 100 శాతం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

1,700 పైగా వ్యాపార సముదాయాలు...

వనపర్తి పట్టణంలో కిరాణం దుకాణాలు, జనరల్ స్టోర్లు కలిపి దాదాపు 5 వందల నుంచి 6 వందల వరకు ఉంటాయి. మినీ ఫంక్షన్ హాల్స్ 16, పెద్ద ఫంక్షన్ హాల్స్ 13, మిల్లులు 17, షాపింగ్ మాల్స్ 11, ఆసుపత్రులు 17, ఇంకా వస్త్ర దుకాణాలు, ప్రైవేటు స్కూల్స్, హోటళ్లు, చికెన్ సెంటర్లు ఇలా అనేక రకాలుగా వ్యాపారం నిర్వహిస్తున్నవారితో కలిపి మొత్తం 1,700 వరకు ఉన్నారు. వీరందరూ ప్రతీ సంవత్సరం మునిసిపాలిటీ నుంచి ఆన్‌లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అనుమ తులు పొందిన వారు తిరిగి రెన్యూవల్ చేసుకోవాలి.

మరో వారం రోజులే..

2024-25 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల డిమాండ్ 44 లక్షలు ఉండగా అందులో పెనాల్టీలు, ఏరియర్స్‌తో కలిపితే ఆ సంఖ్య 60 లక్షలుగా ఉంది. కానీ మునిసిపల్ అధికారులు నేటికి కేవలం 18 లక్షల వరకు మాత్రమే వసూలు చేశారు. కమర్షియల్ కింద ఉన్న వ్యాపారులు సైతం ట్రేడ్ లైసెన్స్ అనుమతి పొందడం, రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఖజానకు భారీగా గండి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా రెసిడె న్షియల్ పరిధిలో ఉండే వ్యాపారులు సైతం ట్రేడ్‌లైసెన్స్ సక్రమం గా పొందడం లేదనే తెలుస్తోంది. మరో వారం రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగిస్తుండటంతో ట్రేడ్ లైసెన్స్ వసూళ్లలో అధికారులు వేగం పెంచుతారో లేదో చూడాలి.

అనుమతి లేకుంటే చర్యలు



పట్టణంలో వ్యాపారం నిర్వహించేవారు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ అనుమతులు పొంది ఉండాలి. లేకుంటే మునిసిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం. ఈనెల ముఖ్యమంత్రి వనపర్తికి వచ్చిన సందర్భంగా మా సిబ్బంది సీఎం కార్యాక్రమాలలో ఉండటం వల్ల వసూళ్లలో వేగం తగ్గిన మాట వాస్తవమే. మళ్లీ సిబ్బందిని పురమాయించి లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తాం.

- ఉమా మహేశ్వర్‌రెడ్డి, మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్,వనపర్తి



వనపర్తి మునిసిపల్ కార్యాలయం

మద్యం మత్తులో.. గొడవలు

- గద్వాల జిల్లాలో ప్రారంభమైన గ్రూప్ తగాదాలు
- ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- మరికొంత నమోదుకు అవకాశం

7

50 కిలోల జొన్నల సంచితో కాలినడకన శ్రీశైలానికి భక్తుడు

అయిజ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల పుణ్యక్షేత్రానికి ఓ భక్తుడు 50 కిలోల జొన్నల బస్తా నెత్తిన పెట్టుకొని కాలినడకన బయలుదేరాడు. శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని వెంకటాపూర్ స్టేజీ వద్ద కనిపించాడు. అతను కర్ణాటక రాష్ట్రంలోని సిందగీ తాలూకా బలగనూర్ గ్రామానికి చెందిన అనురాజ్‌గా తెలిపారు. తన గ్రామం నుంచి దాదాపు 300 కిలోమీటర్లు దూరం ఉన్న శ్రీశైలం పుణ్య క్షేత్రానికి చేరుకుంటానని తెలిపారు. తన పొలంలో పండించిన జొన్నలను శ్రీశైలం దేవాలయంలో సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ ఏడాది తీసుకెళ్తానని, ఈ ఏడాది కూడా తీసుకెళ్తున్నాని తెలిపారు. ఉగాది పర్వదినానికి 2 రోజుల ముందుగా శ్రీశైలం చేరుకునేటట్లు ప్రణాళికతో బయలు దేరానని తెలిపారు.



అయిజ మీదుగా జొన్నల సంచితో శ్రీశైలానికి కాలినడకన వెళ్తున్న భక్తుడు

స్పోర్ట్స్ బాక్స్

రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలి

» టీడీసీఏ ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీన్‌కుమార్

» టీడీసీఏ జట్టులో జిల్లా క్రీడాకారులకు చోటు



తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(రూరల్) వారియర్స్ జట్టుకు ఎంపికైన జిల్లా క్రీడాకారులతో టీడీసీఏ ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీన్‌కుమార్

మహబూబ్‌నగర్‌స్పోర్ట్స్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జట్టు విజయానికి జిల్లా క్రీడాకారులు కృషి చేయాలని తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీన్‌కుమార్ అన్నారు. ఈ నెల 24 నుంచి శంషాబాద్ మండల తొండుపల్లిలోని ఎంసీఎస్ మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్, అమెరికన్ యూత్ అకాడమీ అండర్-17 క్రికెట్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(రూరల్) వారియర్స్ జట్టు ఉమ్మడి జిల్లా క్రీడాకారులకు చోటు దక్కింది. శనివారం జిల్లా కేంద్రంలోని బ్రదర్ హుడ్ క్రికెట్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరిలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీ ఉమ్మడి జిల్లా రన్నర్‌గా నిలిచిందని గుర్తుచేశారు. టోర్నీలో జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభ చాటాలని ఆకాక్షించారు. ప్రతిభ క్రీడాకారులు అసోసియేషన్ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు మహ్మద్ షోహెల్, దక్షిపటేల్, విరాట్‌కుమార్, సంజునాయక్, రవితేజ ఉన్నారు. టీడీసీఏ సభ్యులు నవాజ్ షా, శ్రీనివాస్‌రెడ్డి, బీహెచ్‌సీఏ కోచ్ రియాజుద్దీన్ పాల్గొన్నారు.

సమస్యలుంటే చెప్పండి పరిష్కరిస్తాం

» న్యాయాధికారి జ్యోత్స్న గుంటి

» వృద్ధుల ఉచిత న్యాయ సలహా కేంద్రం తనిఖీలో



వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న న్యాయాధికారి జ్యోత్స్న గుంటి

కొల్లాపూర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే పారా లీగల్ వలంటీర్ ద్వారా మా దృష్టికి వస్తే పరిష్కారానికి కృషి చేస్తామని న్యాయాధికారి లోక్ అదాలత్ చైర్‌పర్సన్ కం జూనియర్ సివిల్ న్యాయాధికారి జ్యోత్స్న గుంటి అన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని న్యాయాధికారి శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. యోగక్షేమాలు కనుక్కొని వారికి అందుతున్న సౌకర్యాలు, న్యాయసేవలో భాగంగా వారికి ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు మండల న్యాయ సేవ సంఘం, కొల్లాపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ప్రతీ నెల సందర్శించాలని ఉత్తర్వుల్లో భాగంగా వచ్చానని తెలిపారు. న్యాయాధికారి జ్యోత్స్న గుంటి పుట్టిన రోజు విషయాన్ని తెలుసుకుని ఆశ్రమ నిర్వాహకులు బి.కృష్ణమోహన్ ఆమెకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయాధికారి వెంట లోక్ అదాలత్ ఇన్‌చార్జి బోగ హరికృష్ణ, పారా లీగల్‌వలంటీర్ మధుసూదన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయాధికారి వృద్ధులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు.

● అంతకుముందు న్యాయాధికారి జన్మదినాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, న్యాయవాదులు భుజల భాస్కర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మనోహర్, జేసీ కుర్మయ్య, రాజేష్, మోహన్‌లాల్, కురుమూర్తి, కొల్లాపూర్ కోర్టులో న్యాయ శాఖ, లోక్ అదాలత్ సిబ్బంది అందరూ న్యాయాధికారి చాంబర్‌లో కలిసి న్యాయాధికారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

చికిత్స పొందుతూ వివాహిత మృతి

ఆత్మకూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల పరిధిలోని బా లక్ష్మాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. మృతురాలి భర్త అంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఆత్మకూరు ఎస్‌ఐ నరేందర్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి రాధ (34) గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడు తోంది. ఆసుపత్రులకు చూపించగా తాత్కాలికంగా ఉపశమనం లభించింది. ఈ నెల 10న కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో తట్టుకోలేక మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చుట్టుపక్కల వారు గమనించి భర్త ఆంజనేయులుకు సమాచారం అందించారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని, ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. 11 రోజుల పాటు అక్కడ చికిత్స పొందిన అనంతరం 22వ తేదీన మధ్యాహ్నం ఆమె మృతి చెందినట్లు తెలిపారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

బిజినేపల్లి/ఉప్పునుంతల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.శ్రీనివాస్ తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వెల్గొండ, ఖానాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక సరఫరా చేస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు టిప్పర్లను అదుపులోకి తీసుకొని పరిశీలించగా కప్పెట వాగు నుంచి అక్రమంగా తీసుకొచ్చినట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాటర్ ట్యాంక్ ధ్వంసం: కేసు నమోదు

నవాబ్‌పేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాల కోసం ఏర్పా టు చేసిన వాటర్ ట్యాంకును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని అమ్మాపూర్ గ్రామ కార్యదర్శి తాజుద్దీన్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ విక్రం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో నాల్గవ వార్డులో ఈనెల 21న గ్రామానికి చెందిన రమేష్ వాటర్ ట్యాంకును ధ్వంసం చేయడంతో గ్రామస్థులు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఆయన పరిశీలించి రూ. 45 వేల నష్టం వాటిల్లిందని పోలీసులకు తెలుపగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆంధ్రజ్యోతి బంపర్ డ్రా

మొదటి బహుమతి బైక్ విజేత

1. కె.రామకృష్ణ, ఇ.నెం.1-108, బీసీ కాలనీ, ఉప్పల్, అయిజ ఫోన్ : 9908973622.

ద్వితీయ బహుమతి రిఫ్రిజరేటర్ విజేత

2. ఎండీ.మస్తాన్, ఇ.నెం.1-1-76, గంజిపేట, గద్వాల, ఫోన్ : 9885543663

తృతీయ బహుమతి టీవీ విజేత

3. వెల్దండ ప్రభాకర్‌రావు, ఇ.నెం.8-99, మంగనూర్, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా, ఫోన్ : 9866180130

(5వ పేజీ తరువాయి)

ఆంధ్రజ్యోతి మేనేజర్ సి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి ఏ.తిరుపతయ్యగౌడ్, బ్యూరో ఇన్‌చార్జి ఎన్.రవీందర్‌రెడ్డి, ఏబీఎన్ కరస్పాండెంట్ జి.బస్వరాజు, టెక్నికల్ ఇన్‌చార్జి మురళి, సర్క్యులేషన్ ఇన్‌చార్జి రమణ, ఏడీవీటీ మేనేజర్ చందు, ప్రింటింగ్ ఇన్‌చార్జి పాటిల్, ఉమాకాంత్, పీసీ ఇన్‌చార్జిలు నరేందర్‌గౌడ్, శ్రీనివాసులు, భాస్కర్, ఫొటో జర్నలిస్ట్ రవికుమార్, వీడియో జర్నలిస్ట్ సంతోష్‌కుమార్, రిపోర్టర్లు విష్ణు, జగదీశ్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, ఏడీవీటీ సిబ్బంది రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



లక్కీ డ్రా తీస్తున్న ఆంధ్రజ్యోతి పాఠకుడు

ప్రోత్సాహక బహుమతుల విజేతలు

1. లావణ్య, డోర్ నెం. 12-58. కొత్త కాలనీ ధన్వాడ ఫోన్ : 8142297902
2 కె.నరసింహ, డోర్ నెం. 7-5-81(47/బీ) మహబూబ్‌నగర్. ఫోన్ : 9440645711
3. జి.సుదర్శన్‌రెడ్డి, ప్లాట్ నెం13. సంతోష్‌నగర్ కాలనీ, గద్వాల ఫోన్ : 7989833327.
4. ఆర్.రూప, డోర్ నెం. 3-35. అయోధ్యనగర్, గోపాల్‌పేట. ఫోన్ : 6304182907.
5. బీ.అర్థ, డోర్ నెం. 11-88. తెలకపల్లి ఫోన్ : 9441303247.
6. డి.దాస్, డోర్ నెం. 12-170/1. విద్యానగర్, కల్వకుర్తి. ఫోన్ : 6302375983.
7 కె.నర్సింహ్మారెడ్డి, డోర్ నెం. 11-43సి/7 బాలాజీనగర్, దేవరకద్ర ఫోన్ : 9494886322.
8. బత్తుల జయగౌడ్, డోర్ నెం.4-2. అప్పరాల, కొత్తకోట ఫోన్ : 9705614303.
9. హారిక, డోర్ నెం 4-60, నల్కర్‌పేట, ఫోన్ : 6301916102.
10. వెంకట్ నర్సింహ డోర్ నెం 1-4-32/3, మహబూబ్‌నగర్. ఫోన్ : 8341819499.
11. జి.చంద్రమౌళి, డోర్ నెం 2-37, అప్పరాల, కొత్తకోట ఫోన్ : 9912460745.
12. పీజే.హర్షవర్ధన్, డోర్ నెం 16-100, అయిజ, ఫోన్ : 7993648119.
13. మహణ్య, పార్‌పల్లి, కోయిల్‌కొండ. ఫోన్ : 9014810327.
14. ఎం.కిరణ్‌కుమార్ డోర్ నెం 4-7, వనపర్తి ఫోన్ : 9959220157.
15. సుజాత, డోర్ నెం 2-1-14/5/ఈ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9440765675.
16 పి.లక్ష్మికాంత్, డోర్ నెం8-6-242, పద్మావతికాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9490326003.
17. ప్రశాంతి, డోర్ నెం 14-1/1. నాగర్‌కర్నూల్ ఫోన్ : 7569051391.
18. భారతి, డోర్ నెం. 10-821. ధన్వాడ, ఫోన్ : 8008105239.
19. పి.జయచంద్రప్రసాద్ డోర్ నెం 1-9-50, కొల్లాపూర్, ఫోన్ : 9908904320.
20. కృష్ణయ్య, డోర్ నెం 21-51, యాదవనగర్. మక్తల్. ఫోన్ : 8179207915.
21. ఎంఏ.అఫ్రోజ్ ఇ.నెం. 421. అచ్చంపేట ఫోన్ : 8341510385.
22. ఎండీ.షాహీన్‌బేగం, ఇ.నెం. 7-58. మెయిన్ రోడ్, నాగర్‌కర్నూల్ ఫోన్ : 6301927876
23. డి.అంబిక, పార్‌పల్లి, కోయిల్‌కొండ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9391909968.
24. ఎస్.రాజు ఇ.నెం.113, నారాయణపేట ఫోన్ : 9885760620.
25. రామన్ గోటూరి ఇ.నెం.13159/6, రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్ ఫోన్ . 9490411822.
26. ఎం.మనూశ్‌తేజ ఇ.నెం. 3-14, కోస్గి, ఫోన్ . 7093881677.
27. ఎస్.కలాంపాష, ఇ.నెం. 1340/9, అమరచింత ఫోన్ : 7386122786.
28. జానకిరామ్‌రెడ్డి ఇ.నెం.3-64, ఇంద్రకల్, నాగర్‌కర్నూల్, ఫోన్ : 9959347830.
29. కె.హన్మంత్, ఇ.నెం. 8-6-7/12, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9052258235.
30. కొట్ల నరేందర్‌రెడ్డి ఇ.నెం. 42-189/3, వెంగల్‌రావు కాలనీ, వనపర్తి ఫోన్ : 6300182837.
31. ఎస్.బొజ్జయ్య ఇ.నెం.. 12-204/ఏ, విద్యానగర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా ఫోన్ : 6302878450.
32. పి.మోహన్, ఇ.నెం.34-8, అంబేడ్కర్ చౌరస్తా, వనపర్తి ఫోన్ : 9398245216.
33. బి.లక్ష్మి, ఇ.నెం.. 3-41/21, శ్రీనివాస కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 7093270507.
34. ఆవుల లింగారెడ్డి ఇ.నెం.1-60, కోయిల్‌దిన్నె, గద్వాల జిల్లా ఫోన్ . 9010789751.
35. వి.రాజేశ్వరి ఇ.నెం.14-8-90, మర్లు, మహబూబ్‌నగర్ ఫోన్ : 9010424266.
36. ఎన్.ఆంజనేయులు ఇ.నెం. 5-218/33/2, మక్తల్, నారాయణపేట జిల్లా ఫోన్ : 6302359332.
37. రాధిక ఇ.నెం. 11-4-ఏపీ-0022, అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్ ఫోన్ : 9573045814.
38. జి.తారకరాంరెడ్డి ఇ.నెం.1-5-74, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ఫోన్ : 9989312507.
39. కొప్పుల చెన్నయ్య ఇ.నెం. 4-87, పెంట్లవెల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా ఫోన్ : 6309358905.
40. వాసి బాల్‌రాజ్ ఇ.నెం. 1-74, శివాజీనగర్, అమరచింత ఫోన్ : 8096373603.
41. రమేశ్‌మధుగౌడ్ ఇ.నెం. 6-1-90/2, గద్వాల ఫోన్ : 9573737145.
42. జి.సాహితి ఇ.నెం.2-15-50/1, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఫోన్ : 995995448.
43. ఏ.శాంతకుమార్ ఇ.నెం.4-10, గగ్గలపల్లి, నాగర్‌కర్నూల్ ఫోన్ : 9492050225.
44. ఐశ్వర్య నందన ఇ.నెం.15-17, అమరచింత, వనపర్తి జిల్లా ఫోన్: 9652363221.
45. రాఘవేణి, ఇ.నెం.11-4-ఏపీ-0011, అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్ ఫోన్ : 9885402233.
46. రాజశేఖర్‌రెడ్డి ఇ.నెం.5-209, బీఎన్.రెడ్డినగర్ కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 8919108926.
47. రామకృష్ణయ్య ఇ.నెం.3-5-87, కుమ్మరివాడి, మహబూబ్‌నగర్ ఫోన్ : 9346614385.
48. బైరోజీ వెంకటేశ్వర్లు ఇ.నెం.7-112, పెంట్లవెల్లి, నాగర్‌కర్నూల్ ఫోన్ : 9908389413.
49. పందిరి ఆద్య ఇ.నెం. 6-2-131, దేవరకద్ర, మహబూబ్‌నగర్ జిల్లా ఫోన్ : 8317686168.
50. యాచం మాధవి ఇ.నెం. 27-7/2, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా ఫోన్ : 8247881557.
51. కర్రె లింగప్ప ఇ.నెం.12-17, మక్తల్, నారాయణపేట ఫోన్ : 9342429940.
52. మామిడిమాడ శ్రీనివాసులు ఇ.నెం..4-57, మిడ్జిల్, మహబూబ్‌నగర్ జిల్లా ఫోన్ : 9440010583.
53. తిరుమల హరీష్ ఇ.నెం. 4-97/1, అమరచింత, వనపర్తి ఫోన్ : 9494272643.
54. జి. భాగ్యలక్ష్మి, ఇ.నెం.12-బీ, కల్వకుర్తి ఫోన్ : 9603480477.
55. జి.కమల ఇ.నెం.14-10-ఎంఏ0033, మహబూబ్‌నగర్ ఫోన్ : 7036625239,
56. జి. అలంకృత, కేరాఫ్ జి.అయ్యన్న ఇ.నెం. 2-45, పెబ్బేర్, వనపర్తి ఫోన్ : 9949894574.
57. కెంచె రఘువీర్, ఇ.నెం.12-7, ధన్వాడ, నారాయణపేట ఫోన్ : 9491529449.
58. ఎం.శ్రీనివాసులు ఇ.నెం.6-62/1, కల్వకుర్తి ఫోన్ : 9440751324.
59. గొరింట రమేష్ ఇ.నెం.3-91/ఏ/1, అమరచింత, వనపర్తి ఫోన్ : 9948897123.
60. కె.మానస ఇ.నెం.10-11, శివాజీనగర్, దేవరకద్ర, మహబూబ్‌నగర్ ఫోన్ : 8309190780.
61. ప్రభావతి ఇ.నెం.1-7-57/10/ఏ, మోనప్పగుట్ట, మహబూబ్‌నగర్ ఫోన్ : 9951198253.
62. వై.అశోక్ ఇ.నెం.14-31, విద్యానగర్, కొత్తకోట ఫోన్ : 9030517521.
63. ఎస్.లక్ష్మీకాంతచారి ఇ.నెం.19-107/1, మారుతినగర్, అచ్చంపేట ఫోన్ : 9948830580.
64. కె.చంద్రకళ ఇ.నెం.3-50/4, శ్రీనివాస కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 8885745916.
65. గడ్డికొప్పుల శివశంకర్ ఇ.నెం.2-69/సీ, దేవల్ తిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి ఫోన్ : 8106565400.
66. ఎం.అఖిల్ ఇ.నెం.4-22, అమరచింత, వనపర్తి ఫోన్ : 9182566032.
67. జి. లక్ష్మయ్య ఇ.నెం.14-3-బీఏ-0029, భూలక్ష్మీ నిలయం, మహబూబ్‌నగర్ ఫోన్ : 8977026483.
68. డి.నవదీప్ ఇ.నెం.2-2-45/1, భవానీనగర్, గద్వాల ఫోన్ : 8074669044.
69. లక్ష్మి, ఇ.నెం.3-11-1, శ్రీనివాసకాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9182813023.
70. జి.బాలస్వామి ఇ.నెం.2-69, దేవుల తిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి ఫోన్ : 9989812064.
71. ప్రణయ్, బీసీ కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 7780400490.
72. కె.నరేష్ ఇ.నెం.2-83, పాలకొండ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9550522748.
73. దెంది బుచ్చిరెడ్డి ఇ.నెం.2-102/1, మదిగట్ల, భూత్పూర్ ఫోన్ : 8179438100.
74. మిర్జ క్యాదూస్‌బాక్ ఇ.నెం.3-2-101, వీరన్నపేట, మహబూబ్‌నగర్ ఫోన్ : 9703060953.
75. కీర్తి సునైన ఇ.నెం.3-11-81, ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ ఫోన్ : 9849731454.
76. పి.వెంకటేష్ ఇ.నెం.12-191, ధన్వాడ, నారాయణపేట ఫోన్ : 9966417085.
77. కార్తీక్, ఇ.నెం.1-5-136/6, మహబూబ్‌నగర్ ఫోన్ : 9494828941.
78. జి.ఆంజనేయులు ఇ.నెం.1-66, గొల్లపల్లి, జడ్చర్ల ఫోన్ : 6301677401.
79. ఎం.అభిషేక్ ఇ.నెం.5-31-81, పెబ్బేర్ ఫోన్ : 9440029498.
80. కె.వనజ ఇ.నెం.1-4-136/2సీ, అయిజ, గద్వాల ఫోన్ : 8121653969.
81. ఎం.కమలాకర్ ఇ.నెం.14-5-35/4/1, శేషాద్రినగర్, మహబూబ్‌నగర్ ఫోన్ : 9989303486.
82. టి.మల్లేశ్, ఇ.నెం.1-73, చంద్రకల్, పెద్దకొత్తపల్లి ఫోన్ : 9010080217.
83. గుడ్లనర్వ నిరంజన్, ఇ.నెం.14-5-26/3డీ/ఏ/1, భూలక్ష్మి టెంపుల్ దగ్గర, మహబూబ్‌నగర్ ఫోన్ : 8500165993.
84. బి.నిఖిల ఇ.నెం.5-209/1/2, మహేశ్వరికాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 8185010364.
85. ముచ్చర్ల ప్రకాష్ ఇ.నెం.12-38, జడ్చర్ల, ఫోన్ : 9440080135.
86. ఆర్.రాజు ఇ.నెం.9-126, దేవరకద్ర, మహబూబ్‌నగర్ ఫోన్ : 7569431853.
87. నీలిమ, ఇ.నెం.1-64/ఏ, కోయనగర్, మహబూబ్‌నగర్ ఫోన్ : 7780400490.
88. బి.అనన్య ఇ.నెం.2-54, ప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ ఫోన్ : 9553766339.
89. బి.శ్రావణ్‌కుమార్ ఇ.నెం.8-122, వనపర్తి ఫోన్ : 9885720425.
90. పి.సౌమ్య ఇ.నెం.6-254, ధన్వాడ, నారాయణపేట ఫోన్ : 7995161976.
91. వెంకటేశ్వరబాబు ఇ.నెం.42-219/1, వనపర్తి ఫోన్ : 7386169547.
92. కె.అభినవ్ ఇ.నెం.2-54, సాతాపూర్, పెద్దకొత్తపల్లి ఫోన్ : 8978234379.
93. బెస్త జయమ్మ ఇ.నెం.7-1-60/డీ/1, న్యూప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్ ఫోన్ : 6301292059.
94. జంపుల పర్వతాలు, కల్వకుర్తి ఫోన్ : 9885427446.
95. సత్యనారాయణ, ఇ.నెం. 5-62, లక్ష్మినగర్, కాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9640542495.
96. పెంద్యాల శ్రీకుమారి (గోపాల్) ఇ.నెం.1-9-60/1, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ఫోన్ : 9701614285.
97. ఎస్.నారాయణగౌడ్ ఇ.నెం.10-6-24-2/బీ, శ్రీనివాసకాలనీ, మహబూబ్‌నగర్ ఫోన్ : 9494270750.
98. పి.నాగార్జున ఇ.నెం.2-176, దేవరకద్ర ఫోన్ : 9985401815.
99. దేవరకొండ వరుణ్ తేజ్ ఇ.నెం.4-17, గుడ్లనర్వ, బిజినేపల్లి ఫోన్ : 8106695707.
100. రవీందర్‌గౌడ్ ఇ.నెం.2-70, దమగ్నాపూర్, చిన్నచింతకుంట ఫోన్ : 9908016664

గొర్రెల అపహరణ

» కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి శివారులో 14 గొర్రెలను అపహరించుకుని వెళ్లినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. వివరాల ప్రకారం.. మంతటి గ్రామానికి చెందిన చిక్కొండ్ర ఎల్లయ్య ఈ నెల 19న తమ గొర్రెలను గ్రామ శివారులో నికాలువ దగ్గర రాత్రి మంద ఆపుకుని ఉండగా గుర్తు తెలియని దుండగులు మంద దగ్గరికి వచ్చి 14గొర్రెలను అపహరించుకుని పోయినట్లు ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ తెలిపారు. మరుసటి రోజు సంతలు, చుట్టు పక్కల ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎక్సైజ్ దాడులు : ఇద్దరిపై కేసు

లింగాల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన లింగాలతోపా టు మండల పరిధిలోని క్యాంపు రాయవరం గ్రామాల్లో శనివారం ఎక్సైజ్ అధికా రులు విస్తృతంగా దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో లింగాలకు చెందిన వి.చిన్న క్యాంపు రాయవరం గ్రామానికి చెందిన జైనుద్దీన్ వద్ద 15లీటర్ల సారా స్వా ధీనం చేసుకుని వారిపై కేసు నమో దు చేసినట్లు తెలకపల్లి ఎక్సైజ్ ఎస్‌ఐ జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్, తెలకపల్లి ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

అచ్చంపేటటౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయినగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిమడుగు గ్రామానికి చెందిన చంటి పట్టణంలో రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో క్షతగ్రాతుడిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

దుందుభీ వాగు వద్ద ట్రాక్టర్ పట్టివేత

ఉప్పునుంతల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బండ్ల శేఖర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొల్గర సమీపంలోని దుందుబీ వాగు నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుక రవాణా చేస్తున్నాడు. పోలీసులు పటుకొని పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు ట్రాక్టర్ తరలించి శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపారు.

పోక్సో కేసులో యువకుడి అరెస్టు

ఆత్మకూరు, మార్చి22 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఓ మైనర్ బాలిక పట్ల పట్టణ కేంద్రానికి చెందిన దండు రవి అనే యువకుడు అసభ్యంగా ప్రవర్తించిన కారణంగా అదుపు లోకి తీసుకున్నట్లు ఆత్మకూరు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకు ని నిందితుడిని వనపర్తి కోర్టులో శనివారం హాజరుపరచగా న్యాయాధికారి 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించి నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీనియర్లు కొట్టారని, టీచర్ తిట్టిందని...

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

» రాజాపూర్ కేజీబీవీలో ఘటన

జడ్చర్ల, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : సీనియర్లు కొట్టారని, టీచర్ తిట్టిందని ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సం ఘటన మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. భూత్పూర్ మండలం అమ్రూ తండాకు చెందిన వైష్ణవి కేజీబీవీలో 8వ తరగతి చదువుతోంది. వైష్ణవి తోటి విద్యార్థినితో కలిసి స్టోర్‌రూంలో ఉన్న స్నాక్స్‌ను తీసుకొని తింటుండగా అనుమతి లేకుండా తీసుకుంటారా అని సీనియర్లు కొట్టారు. స్టోర్ రూంలోకి వెళ్లి స్నాక్స్ తీసుకోవడమేంటంటూ ఓ టీచర్ తిట్టింది. మీ పాపను తీసుకెళ్లాలని, పాఠశాలలో ఉంచొద్దంటూ వైష్ణవి తల్లికి టీచర్ ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో భయపడిన విద్యార్థిని తన వద్ద ఉన్న ఐదు ట్యాబ్లెట్లను మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన టీచర్ వెంటనే అంబులెన్స్‌లో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. విద్యార్థిని పరిస్థితి నిలకడగా ఉన్నది.

ఘటనను గుట్టుగా ఉంచిన టీచర్లు

కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను టీచర్లు గుట్టుగా ఉంచారు. జరిగిన సంఘటనను ఎంఈవో, డీఈవో, జీసీడీవోలకు తెలియజేయలేదు. కేజీబీవీ టీచర్లు ఎవరూ తనకు సమాచారం ఇవ్వలేదని, రాష్ట్ర శాఖ కార్యాలయం నుంచి చెబితే వచ్చానంటూ శనివారం మధ్యాహ్నం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైష్ణవిని పరామర్శించడానికి వచ్చిన జీసీడీవో రాధ స్థానిక విలేకరులకు తెలిపారు. జీసీడీవో వచ్చి విచారణ చేపట్టిన అరగంట తర్వాత రాజాపూర్ ఎంఈవో సుధాకర్ సైతం ఆసుపత్రికి వచ్చి తనకు సమాచారం ఇవ్వలేదని, జరిగిన సంఘటనపై శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో సోషల్‌మీడియాలో మెసేజ్ పెట్టారని, శనివారం మధ్యాహ్నం మెసేజ్ చూసుకొని ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం : జీసీడీవో రాధ

రాజాపూర్ కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని జీసీడీవో రాధ



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థినితో మాట్లాడుతున్న జీసీడీవో రాధ

తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని వైష్ణవితో సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నానని చెప్పారు. విచారణ నివేదికను డీఈవోకు అందజేయనున్నట్లు తెలిపారు.

డీఈవోనే బాధ్యత వహించాలి : విద్యార్థి సంఘాల నాయకులు

రాజాపూర్ కేజీబీవీలో జరిగిన సంఘటనపై డీఈవో ప్రవీణ్‌కుమార్ బాధ్యత వహించాలని గ్రాడ్యుయేట్ అసోసియేషన్ నాయకులు భరత్, పర్వ, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు లోకేశ్, గోపాల్‌లు డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో విద్యార్థినిని పరామర్శించిన తర్వాత వారు మాట్లాడుతూ కేజీబీవీలో కుల వివక్ష కొనసాగుతోందని ఆరోపించారు. రాజాపూర్ కేజీబీవీ ఎస్‌వోను నెల రోజుల క్రితం తొలగించారని, ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదని ఆరోపించారు. కేజీబీవీలను జిల్లా విద్యాశాఖ గాలికి వదిలేసిందని విమర్శించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న సీఆర్టీలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నైపుణ్యం, సమర్థతతోనే మెరుగైన అవకాశాలు

» ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా



ఎంపికైన అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న కంపెనీల ప్రతినిధులు

గద్వాల టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులతో పాటు వృత్తి సంబంధ నైపుణ్యాలు, సమర్థత ఉంటేనే మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా అన్నారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేష న్ సౌజన్యంతో తెలంగాణ స్కిల్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై విద్యార్థులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. దీంతో పాటు నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు శారీరకంగా, మానసికంగా దృఢత్వాని పెంపొందించుకోవాలన్నారు. మేళాలో ముత్తూట్ ఫైనా న్స్ శ్రీరామ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహేంద్ర, మెడ్‌ప్ల స్, హెల్త్‌కేర్ ఇతర పది కంపెనీలు నిరుద్యోగ యువతకు వ్యా సరచన నైపుణ్యంపై పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేళా కు 250 మంది అభ్యర్థులు హాజరుకాగా 106 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకుని ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రమోహన్, జిల్లా ఎంప్లాయ్‌మెం ట్ అధికారి ప్రియాంక, టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ సత్యమ్మ, మెంటర్ సుబ్రమణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి కృషి చేస్తా

» రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి

అచ్చంపేట టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అచ్చంపేట నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. అచ్చంపేట నియో జకవర్గంలో ఇప్పటికే 5 రాజీవ్ మినీ స్టేడియాలను మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో నియో జకవర్గంలో క్రీడా ప్రాంగణాలు అన్ని రకాల వసతులతో, పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ స్టేడియా న్ని రూ.15కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చత్రు నాయక్, మల్లికార్జున్, నాయకులు రాము, లక్ష్మణ్, పవన్, రాజగోపాల్, పాండు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అదుపు తప్పి కారు బోల్తా

● ముగ్గురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



అదుపు తప్పిన కారు

పెబ్బేరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి బోల్తా పడటంతో ముగ్గురికి తీవ్ర గాయాలై, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ వివరణ మేరకు... హైదరాబాద్‌లో పోలీసు శాఖలో సీఐగా పని చేస్తున్న మురళీకృష్ణ కుటుంబం కర్ణాటక రాష్ట్రంలోని హంపిలో నిర్వహిస్తున్న శుభకార్యానికి వెళ్తుండగా పెబ్బేరు రహదారిపై నంద గోకుల ఉడిపి హోటల్ ఎదురుగా రోడ్డుపై ఉన్న కొబ్బరి బోండాను తప్పించబోయి కారు అదుపు తప్పింది. రోడ్డు కిందిభాగాన బోల్తా కొట్టడంతో కారులో ఉన్న సీఐ భార్య భారతి, ఆమె కుమారుడు హరిచైతన్య, చైతన్య మిత్రుడు చైతన్యకృష్ణలకు గాయాలయ్యాయి. రిషి పరిస్థితి విషమంగా ఉండటంతో వీరిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి మరింత విషమించడంతో కర్నూల్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

చెట్టుకు ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



బొమ్మగల్ల మహేష్ (ఫైల్)

కోడేరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొమ్మగల్ల మహేష్(28)శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. గ్రామ సమీపంలో గల పోచమ్మ గుడి సమీపంలో కొత్త బావి వద్ద చింత చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం స్థానికులు యువకుడు చెట్టుకు ఉరేసుకొని చనిపోయి వేలాడుతున్నది చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గోకారి తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. మృతుడికి భార్య పుష్ప, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కడుపునొప్పి భరించలేక మరొకరు..

రాజాపూర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కడుపునొప్పి భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. రాఘవాపూర్ గ్రామానికి చెందిన గుర్రాల రాజు (38) శుక్రవారం రాత్రి తమ గ్రామంలో సినిమా ప్రదర్శన వేసినారని భార్యకు చెప్పి వెళ్లాడు. అదే రోజు రాత్రి గ్రామ శివారులోని ఓ వ్యక్తి పొలంలో మోదుగ చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు గ్రామస్థులు భార్యకు చెప్పారు. అక్కడికి వెళ్లి చూసిన ఆమె కడుపు నొప్పి భరించలేకపోవడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సునీత ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పే ర్కొన్నారు.

కారు, బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

నవాబ్‌పేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పక్క గ్రామంలో సొంత పనులు ముగించుకుని బైక్‌పై వస్తున్న వ్యక్తి ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ విక్రం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ మండలం చలివేంద్రంపల్లికి చెందిన రాములు సొంత పనుల నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం కొల్లూర్ గ్రామానికి శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకుని తిరిగి రాత్రి 9 గంటల ప్రాంతంలో కొల్లూర్ గ్రామ శివారులో బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో రాములు తల వెనకి భాగంలో తీవ్ర గాయమైంది. వెంటనే మహబూబ్‌నగర్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. భార్య అనుసుజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హుండీ చోరీ



హుండీని బయట వేసిన దుండగులు

మక్తల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం వెనుక ఉన్న మౌనేశ్వరాలయంలో శుక్రవారం అర్ధరాత్రి దుండగులు ఆలయ హుండీ చోరీకి పాల్పడ్డారు. గర్భగుడి తలుపులు పగులగొట్టి ఆలయంలో ఉన్న పంచలోహ విగ్రహం చోరీ చేశారు. హుండీని పగులగొట్టి అందులో ఉన్న నగదు తీసుకెళ్లారు. రాత్రి వేళల్లో జనసంచారం లేకపోవడంతో చోరీకి పాల్పడ్డారు. ఉదయం ఆలయ పూజారి గుడికి వెళ్లగా అప్పటికే ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించి ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ఆలయంలోని హుండీలో దాదాపుగా రూ.30వేల నగదుతో పాటు పంచలోహ విగ్రహం చోరీకి గురయ్యాయి. వీటి విలువ రూ.50వేలు ఉంటుందన్నారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

భర్తను చంపిన భార్యకు రిమాండ్



రిమాండ్‌కు తరలిస్తున్న నిందితురాలు పాలెం అంజమ్మ

నర్వ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): తాగిన మత్తులో ఉన్న భర్త అంజన్న గొంతును తాడుతో గట్టిగా బిగించి హత్య చేసిన భార్య పాలెం రంగమ్మను శనివారం రిమాండ్‌కు తరలించినట్లు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. కేసు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న నారాయణ పేటలో చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కలాశాల అటెండర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 20న రాత్రి 7గంటల తర్వాత ఇంట్లో భార్య పాలెం రంగమ్మ, భర్త అంజన్నతో పొలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తన పేరు మీద భూమిని పట్టా చేయకుండా పాలివాండ్లకే ఎందుకు చేశావని, వచ్చిన డబ్బులు కూడా నాకు ఎందుకు ఇవ్వలేదని గొడవపడింది. దీంతో భర్త తాగిన మైకంలో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొంతుకు తగ్గి తాడుతో గట్టిగా బిగించి ఊపిరి ఆడకుండా చేసింది. అంజన్న మృతికి కారణమైన రంగమ్మను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్ఐ కుర్మయ్యలు తెలిపారు.

మద్యం మత్తులో.. గొడవలు

» గద్వాల జిల్లాలో ప్రారంభమైన గ్రూప్ తగాదాలు
» ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
» మరికొంత మందిపై నమోదుకు యత్నం

గద్వాల క్రైం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా ప్రశాంతంగా ఉన్న గద్వాల జిల్లా కేంద్రం మళ్లీ గొడవలకు నిలయంగా మారింది. అయితే గతంలో ఎక్కడో బయట కొట్టుకుంటే పోలీస్ స్టేషన్‌లో రాజీ చేయడమో లేదా కేసు చేయడమో జరిగేది. అయితే ఈసారి ఏకంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో కొట్టుకోవడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో కూడా చర్చనీయాంశంగా మారింది. జిల్లా కేంద్రంలో ఇటీవలే నాలుగు గొడవలు నమోదు కాగా కొన్ని కేసులు రాజీకాగా మరికొందరిపై కేసులు నమోదు అయిన సంఘటనలో చోటు చేసుకున్నాయి. అయితే ఈ గొడవలకు అన్నింటికి కారణం కేవలం మద్యం మత్తే.... మద్యం మత్తులోనే ఒకరిపై ఒకరు గొడవలు పెట్టుకోవడం. గాయాలు కావడం ఇప్పుడు జిల్లా అంతటా షరా మామూలుగా మారింది.

● ఇటీవల జరిగిన గొడవలు ఇవే....

● ఫిబ్రవరి 5వ తేదీన జిల్లా కేంద్రంలోని మూడవ వార్డుకు చెందిన పరుశరాముడు వేణుకాలనీలోని తమ ఇంటిసమీపంలో ఉన్న గోకారమయ్య కట్టదగ్గర ఉండగా తెలుగుపేటకు చెందిన కొందరు ఫుల్‌గా మద్యం మత్తులో ఉన్న యువకులు పరశురాముడుతో గొడవకు దిగారు. కాలనీవాసులు అందరు విడిపిస్తున్నా లెక్క చేయకుండా తమ వెంట తెచ్చుకున్న బీరుసీసాతో పరశురాముడు నడుముభాగంలో పొడిచి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో బాధితుడిని బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

● మార్చి 11న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలోని ఓ షోరూం ఎదురుగా గంజిపేట కాలనీకి చెందిన రాము అనే వ్యక్తిపై కొందరు యువకులు కర్రలతో దాడి చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఇద్దరు వ్యక్తులు ఇటీవలే రిమాండ్‌కు పోలీసులు తరలించారు. అంతకంటే మూడు రోజుల ముందు గంజిపేట కాలనీకి చెందిన కొందరు యువకులు వీరిపై దాడి చేశారు. గంజిపేట యువకులు దాడి చేయడం వల్లే దాడికి ప్రతిదాడిగా షోరూం ఎదురుగా చేసినట్లు తెలుస్తున్నది. ఈ రెండు గొడవలకు కూడా మద్యం మత్తే కారణం. మద్యం తాగి కొందరు ఫోన్‌లో దుర్భాషలాడటం, తర్వాత ఆవేశానికి లోను కావడమే ఈ రెండు దాడులకు కారణం.

● మార్చి 14 హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఒంటెలపేటకు చెందిన కొందరు యువకులతో పాటు, జిల్లా జనరల్ ఆసుపత్రికి చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులపై తెలుగుపేటకు చెందిన ఓ యువ నాయకుడి అనుయాయులు దాడి చేసి గాయపర్చారు. ఇందుకు కారణం కూడా మద్యం మత్తే... ఫుల్‌గా మద్యం తాగి సోయలేని స్థితిలో బీరుసీసాలతో దాడి చేసి గాయపర్చారు. అయితే దాడికి సంబంధించి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బీజేపీ నాయకుడికి, తెలుగుపేటకు చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడికి మధ్య మళ్లీ దాడులు చేసుకోవడం, ఇరువర్గాల అనుచరులు సైతం దాడి చేసుకోవడంతో పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.

● పలువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు

జిల్లాలో మద్యం మత్తులో ఎక్కువగా గొడవలు జరుగుతుండటంతో ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేశారు. ఇటీవలే ఓ కేసులో ఇద్దరు వ్యక్తులు రిమాండ్ కాగా, పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన దాడిలో సీసీ ఫుటేజీ ఆధారం గా 12 మందిపై కేసులు నమోదు చేశారు. అయి తే ఇందులో 15 మందిపై కేసులు నమోదు చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిన దాడికి సంబంధించి ఓ వర్గానికి చెందిన నాయకులు, వారి అనుచరులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే వీరు పరారీలో ఉన్నారా....లేక పోలీసులు వారిని కావాలని వదిలేశారా అన్న అనుమానాలు ఇప్పుడు జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. అయితే ఇందులో కొన్ని మద్యం మత్తులోనే కాకుండా పాతకక్షలు కూడా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఏది ఏమైనా పోలీసులు పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



వేణుకాలనీలో దాడికి గురైన పరశురాముడిని పరిశీలిస్తున్న పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్(ఫైల్)

గొడవలను నివారిస్తాం..

జిల్లాలో ఇటీవలే జరిగిన సంఘటనలపై పూర్తి స్థాయిలో విచారించి దాడులకు కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. దాడులకు పాల్పడిన వారిలో ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదు. సీసీ ఫుటేజీ ఆధారంగా ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేశాం. ఇందులో ఎవరు ఉన్నా కూడా అందరిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మద్యం మత్తులో జరుగుతున్న వాటిపై పూర్తిస్థాయిలో నిఘా ఉంచాం.

- మొగులయ్య, డీఎస్పీ, గద్వాల





హోలీ పండుగ సందర్భంగా మద్యం మత్తులో దాడులు చేసుకుంటున్న దృశ్యం(ఫైల్)

ప్రశాంతంగా పది పరీక్షలు

» మహబూబ్‌నగర్‌లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం/నారాయణపేట/గద్వాలసర్కిల్/నాగర్‌కర్నూల్ టౌన్/వనపర్తి విద్యావిభాగం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం నిర్వహించిన హిందీ పరీక్షకు 99.73 శాతం విద్యా ర్థులు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి మోడ్రన్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల షాషాబ్‌గుట్టలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించకూడదన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. కాగా, మొత్తం 12771 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 12,736 మంది హాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థులు 12,769 మందికి గాను 12,734 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్, డీఈ వో, స్క్వాడ్ బృందాలు, పరీక్షల పర్యవేక్షకులు పరిశీలించారు.

● నారాయణపేట జిల్లాలో పరీక్షా కేంద్రాల్లోకి అరగంట ముందే విద్యార్థులను అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాల్లో 7,637 మంది విద్యార్థులు పరీక్షలకు గాను 7617 మంది హాజరయ్యారు. 18మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎనిమిది మంది వికలాంగ విద్యార్థులు పరీక్షలు రాయడంతో మినహాయింపు కల్పించారు. డీఈవో గోవిందురాజులు మద్దూర్ జడ్పీహెచ్ఎస్, గీతాంజలి స్కూల్, దామరగిద్ద మండలం కాన్‌కుర్తి, దామరగిద్ద జడ్పీహెచ్ఎస్, నారాయణపేట మాడ్రన్, లిటిల్‌స్టార్, బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం 12 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్స్ తొమ్మిది పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల దగ్గరికి విద్యార్థులు ఎనిమిదిన్నర గంటల వరకు చేరుకున్నా రు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు ఐదుగురికి మించి గుంపులు గుంపులుగా ఉండరాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు.

● జోగులాంబ గద్వాల జిల్లాలోని 40 పరీక్షా కేంద్రాల్లో శనివారం జరిగిన హిందీ పరీక్షకు 99.57 శాతం విద్యార్థులు హాజరయ్యారు. 7,592 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 7,559 మంది హాజరైనట్లు ఇన్‌చార్జి డీఈవో అబ్దుల్ ఘని, పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. పదో తరగతి పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు దుర్గాప్రసాద్ అలంపూర్‌లోని జడ్పీహెచ్ఎస్, ఉండవెల్లిలోని జడ్పీహెచ్ఎస్, కోదండాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను ఆయా కేంద్రాల సీఎస్, డీవోలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు గద్వాలలోని సరస్వతీ ఉన్నత పాఠశాల, శారద ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

● పదో తరగతి వార్షిక పరీక్షలకు రెండో రోజు శనివారం నిర్వహించిన హిందీ పరీక్షకు 24 మంది విద్యార్థులు హాజరు కాలేదు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,551 మంది విద్యార్థులకు 10,527 మంది హాజరయ్యారు. జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు. స్క్వాడ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా 33 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. సెట్ కాన్ఫరెన్స్‌లో జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావుతో పాటు ఎంఈవో భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

● వనపర్తి జిల్లా వ్యాప్తంగా 36 పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో శనివారం సెకండ్ లాంగ్వేజ్‌కు 6835 మంది హాజరయ్యారని, 13 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌జేడీ విజయలక్ష్మి కొత్తకోటలోని పలు సెంటర్లలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.



మహబూబ్‌నగర్‌లోని షాషాబ్‌గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి



నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షలను పర్యవేక్షిస్తున్న డీఈవో రమేష్‌కుమార్

జల దోపిడీని అడ్డుకుందాం

» రౌండ్ టేబుల్ సమావేశంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

కల్వకుర్తి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): పాలమూరు-రంగారెడ్డి సాగునీటిని ఏదుల రిజర్వాయర్ ద్వారా నల్గొండకు తరలించే కుట్రను అడ్డుకుందామని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకుని నీటిని తరలించడాన్ని తిప్పికొట్టాలని ఆయన కోరారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి జేఏసీ ఆధ్వర్యంలో జలదోపిడీపై రౌండ్‌టేబుల్ సమావేశం వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ వెంకట్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పలు పార్టీల నాయకులు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవాచారి మాట్లాడుతూ పాలమూరు జిల్లా రైతాంగానికి 1956 నుంచి నీళ్ల విషయంలో తీరని అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్ఎల్ఐ నీటిని నల్గొండకు తరలిస్తే పాలమూరు జిల్లా రైతులకు సాగునీటికి అవస్థలు తప్పవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి నీటి కేటాయింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్, సీఐటీయూ నాయకుడు ఆంజనేయులు, కేవీపీఎస్ నాయకు డు పరుశరాములు, ప్రముఖ సంపాదకులు కేపీ, బీజేపీ నాయకులు బాబీదేవ్, బీఎస్పీ నాయకులు అంజి, బీసీ సబ్ ప్లాన్ నాయకులు రాజేందర్, గోపాల్, సైదులుయాదవ్, తెలంగాణ ఉద్యమకారులు జంగయ్య ఉన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

రియల్ మాయ

» పేద, మధ్యతరగతి వారిని బురిడీ కొట్టిస్తున్న రియల్టర్లు

అలంపూరు చౌరస్తా, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇదే అదునుగా భావించిన రియల్ వ్యాపారులు అదే స్థాయిలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. పాతికేళ్ల క్రితం వేసిన వెంచర్లంటూ పంటపొలాల్లో ప్లాట్లు చూపి కొందరు, డీటీసీపీ లేఅవుట్ అని మరికొందరు రియల్టర్లు, అంగబలం కలిగిన మరికొంత మంది లీడర్లు విక్రయిస్తున్నారు. వీరి టార్గెట్ అంత మధ్యతరగతివారే కావడంతో పని సులువు అవుతోంది. ఇలాంటి ప్లాట్లు విక్రయించి వారు సొమ్ము చేసుకుంటే.. కొనుగోలు చేసిన వారు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు.

అలంపూరు చౌరస్తా మూడు రాష్ట్రాలను కలిపే ప్రధాన కూడలి. జాతీయ రహదారి 44 ఉండటంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక్కడ ఇప్పటికే పలు అభివృద్ధి పనులు రూపుదిద్దుకుంటున్నాయి. భవిష్యత్‌లో వివిధ ప్రభుత్వ కార్యలయాలు రానున్నాయన్న బోగట్ట ఉంది. పేద మధ్య తరగతి వారే లక్ష్యంగా అక్రమ వెంచర్లు వేసి, రంగురంగుల బ్రోచర్లతో ఉదరగొడుతున్నారు. అలంపూర్ చౌరస్తాలో సుమారు 100కి పైగా వెంచర్లలో వెయ్యి ఎకరాల్లో ప్లాట్లు ఉన్నట్లు సమాచారం. ఇందులో గ్రామ పంచాయతీ అనుమతులున్నవి 40 ఉండగా, డీటీసీపీ లే అవుట్‌లు 20 మాత్రమే ఉన్నాయి.

బ్రోచర్లలోనే అభివృద్ధి..

రియల్టర్లు రంగురంగుల బ్రోచర్లలోనే అభివృద్ధి చూపి ప్లాట్లు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన సౌకర్యాలు బ్రోచర్లలో మాత్రమే చూపిస్తారు. వెంచర్లలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోయినా టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అదేవిధంగా కొంతమంది అనుమతులు లేకున్నా అడ్డదారిలో ప్లాట్లు అమ్మేసి సొమ్ము చేసుకున్నారు. 10 శాతం స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి అమి అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అలంపూర్ వెళ్లే దారిలో ఉన్న ఓ వెంచర్ యాజమానులు ఇదే పని చేశారు. బ్రోచర్లలో పార్క్ స్థలంగా చూపించి ఆ తర్వాత అమ్మేసుకున్నారు. పుల్లూరు శివారులోని చాలా వెంచర్లలో గ్రామపంచాయతీకి ఇచ్చిన స్థలాలు మచ్చుకైన కనిపించవు. వీరంత గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలాలు విక్రయించి సొమ్ము చేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. ఇలాగే అలంపూరు చౌరస్తా సమీపంలోని ఓ ప్రముఖ వెంచర్ యజమానులు పంచాయతీకి తనఖా పెట్టిన ప్లాట్లను అభివృద్ధి చూపకుండానే రీలిజ్ చేసుకున్నారన్న అరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వానికి కేటాయించిన స్థలాలను కాపాడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం

కొల్లాపూర్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో శనివారం ఉదయం షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న నల్లపోతుల అంజి గుడిసె శనివారం ఉదయం 10:30 గంట లకు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు జూపల్లి అరుణ్ వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దాదాపు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని, ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన సామగ్రి, నిల్వ ఉంచుకున్న నగదు దగ్ధమైందని బాధితులు నల్లపోతుల అంజి జూపల్లి అరుణ్‌కు వివరించారు. తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

జోగుళాంబ ఆలయంలో శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి పూజలు



జోగుళాంబ ఆలయ ప్రాంగణంలో పీఠాధిపతి, పాలకమండలి సభ్యులు

అలంపూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): అలంపూరు ఐదవ శక్తిపీఠం జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో గణపతిపూజ, అభిషేకం అమ్మవారి ఆలయంలో త్రిశతి అర్చన పూజ వంటి విశేష పూజలు చేసి తీర్థప్రసాదాలు పొం దారు. అనంతరం తుంగభద్ర నదీ పుష్కరఘాట్‌లో ఇడుపునూర్ శ్రీమఠం పీఠాధిపతి మంజునాథ్ స్వామి గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడ నిర్వహిస్తున్న అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజి మాట్లాడుతూ శ్రీశైలం వెళ్తూ స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడం మహాద్భాగ్యం అని అన్నారు.

గుండాల దేవాలయంలో న్యాయాధికారుల పూజలు



దేవాలయంలో పూజలు చేస్తున్న న్యాయాధికారులు

వెల్దండ, మార్చి 22 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని గుండాల అంబారామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం జిల్లా ప్రిన్సిపాల్ సెషన్ న్యాయాధికారి రాజేష్‌బాబు, జూనియర్ సివిల్ న్యాయాధికారి కావ్య, సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు, ఆలయ చైర్మన్ మల్లేపల్లి సందీప్‌రెడ్డిలు వారికి స్వాగతం పలికారు. ఆలయంలో వసతులను పరిశీలించారు. ఈవో ప్రసాద్, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకుడు పర్వత్‌రెడ్డి, సభ్యులు అంజయ్య, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

తాగి వాహనాలు నడిపితే కేసులు

- చిన్నంబావి ఎస్ఐ జగన్ మోహన్



చిన్నంబావి , మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని చిన్నం బావి ఎస్ఐ 'ఆంధ్రజ్యోతి' ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వెల్లడించారు

యువకులు ఎక్కువగా మద్యం తాగి వాహనాలు నడుతున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడుపుతున్నా యువకులు పట్టుబడితే జరిమానాలు వేసి కోర్టులో హాజరు పరుస్తాం. గ్రామాల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి యువతకు పెద్దలకు అవగాహన కల్పిస్తాం.

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదు చేశారు

20కి పైగా కేసులు నమోదు చేశాం ఈ మధ్యకాలంలో జైలుకు కూడా పంపించాం.

రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు

ప్రతీ ఒక్కరికి ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి. చాలా మంది డ్రైవర్లు కనీసం లైసెన్స్ కలిగి ఉండాలి.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మాకు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. దీంతో పాటు ఆర్డీవోకు చలానా రాస్తున్నాం. ప్రతీ ఒక్కరు వాహనాలకు నెంబర్ ప్లేట్ పెట్టుకుని నడపాలి.

న్యూస్ బాక్స్

రింగ్ బాల్ టీం ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సభ్యులు

ఖిల్లాఘణపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన ద్విచక్ర వాహన మెకానిక్ గంజి సుందర్ భార్య ఈశ్వరమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందడంతో శనివారం రింగ్ బాల్ టీం సభ్యులు గంజి సుందర్‌కు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. రాజు, సత్యనారాయణ, వెంకటేష్, బుచ్చిబాబు గౌడ్, సత్యం, రామకృష్ణ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను రూపుమాప లేరు

కొత్తకోట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను రూపుమాప లేరని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శ్రీనివాసులు అన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శనివారం ఆ సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మధ్యాహ్నం అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో శ్రీనివాస్‌జి, వికాస్, మహేష్, రాజ్ కుమార్, రవి కుమార్, చంద్రశేఖర్, శివ ఉన్నారు.

బెట్టింగులకు పాల్పడితే చర్యలు

రేవల్లి, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : ఐపీఎల్ సీజన్ శనివారం నుంచి ప్రారంభమవుతుంది. యువకులంతా క్రికెట్‌ను ఒక ఆటగా చూసి సంతోషపడాలని, బెట్టింగులకు పాల్పడవద్దని, ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాము శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇలాంటి వ్యసనాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ.. ఉండాలన్నారు.

విద్యార్థి దశలో లక్ష్యంతో చదవాలి

పాన్‌గల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశలోనే ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రం - వ్యవసాయ రంగంపై యాంత్రీకరణ ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసి ఇటీవలే ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ పొందిన రాంబాబును, శశికుమార్, రాజు, స్వప్నలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికై వివిధ మండలాల్లో పని చేస్తున్న వీరికి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ... జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు అని చెప్పడానికి వీరందరూ ఒక చక్కటి ఉదాహరణ అని అన్నారు. వెంకటేష్, ప్రేమ్ కుమార్, ఎంఆర్‌సీ సిబ్బంది మూర్తి, శేఖర్, భార్గవి, రమాదేవి, గోవింద్, సంతోష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జామియా మసీదులో ఇఫ్తార్

అమరచింత, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జామియా మసీదులో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ ఇచ్చిన విందుకు రాష్ట్ర కాంగ్రెస్ కల్లు విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలోని ముస్లింలకు పండ్లతో పాటు అన్నదానాన్ని వడ్డించారు.



పండ్లు తినిపిస్తున్న నాయకులు

కుంటుపడుతున్న అభివృద్ధి..

» గ్రామాలకు నిధుల కటకట

» ఇబ్బంది పడుతున్న పంచాయతీ కార్యదర్శులు



శుభ్రతకు నోచుకోని చిన్నంబావి పార్కు

చిన్నంబావి మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటి నుంచి జీపీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అయితే గ్రామపంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన కోసం, వివిధ అభివృద్ధి పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలోని జనాభా ప్రాతిపదికన ఏడు నెలలు నిధులు మంజూరు చేస్తోంది. అయితే ఫిబ్రవరి నుంచి కేంద్రం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడుతుందని పలువురు పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు వాపోతున్నారు

మండలంలో 17 జీపీలు..

మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా... 19 గ్రామాలున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఆయా గ్రామ పంచాయతీల్లో సుమారు 29,900 జనాభా ఉంది. అయితే ఒక్కరికి కేంద్రం ప్రభుత్వం సుమారు రూ.700 అందజేస్తోంది. ఈ లెక్కన ఏడాదికి మండలానికి రూ.2,09,30,000 రావాలి. కానీ నిధులు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు పేర్కొటున్నారు.

వస్తువులు ఇవ్వడానికి నిరాకరణ

గ్రామ పంచాయతీలకు కావాల్సిన బల్బులు, బ్లీచింగ్ పౌడర్ తదితర వాటిని సంబంధిత ఏజెన్సీలు గ్రామ పంచాయతీలకు ఉద్దెరకు ఇస్తారు. ఆ ఏజెన్సీలకు బిల్లులు సకాలంలో అందకపోవడంతో వారు వివిధ వస్తువులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని కార్యదర్శులు వాపో తున్నారు.

మల్టీపర్పస్ వర్కర్లకు మాత్రం..

రాష్ట్ర పభుత్వం మల్టీపర్పస్ వర్కర్‌లకు సంబంధించిన వేతనాలకు సంబంధించిన నిధులు మాత్రమే మూడు నాలుగు నెలలకు ఒక్కసారి అందజేస్తుందని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీలకు వివిధ పన్నుల రూపంలో వచ్చినా నిధులను జీపీలకు సంబంధించిన బిల్లులు సకాలంలో అందజేసేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

జల సంరక్షణే ప్రాణ సంరక్షణ



పెద్దమందడిలో మాట్లాడుతున్న దివ్యజ్యోతి

పెద్దమందడి, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : జల సంరక్షణే ప్రాణ సంరక్షణ అని, జిల్లా భూగర్భ జలశాఖ అధికారిని దివ్యజ్యోతి అన్నారు. శనివారం పామిరెడ్డిపల్లిలో నిర్వహించిన ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ఆధారమన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణంలో నీటిని పొదుగా వాడుకోవాలని సూచించారు. హెచ్ఓ శ్రీకాంత్, శ్రీవాణి, కురుమయ్య, ఏఈవో మధు, కృష్ణవేణి, సువర్ణ పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు నీటి పొదుపు చేయాలి

వనపర్తి రూరల్ : ప్రతీ ఒక్కరూ నీటిని పొదుపు చేయాలని చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు సిద్ధి రవి అన్నారు. శనివారం వనపర్తి మండల పరిధిలోని చిట్యాల ఉన్నత పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పారిశుధ్య నీటిని అవసరమైనంత వరకే వాడుకోవాలని అన్నారు. రాబోయే తరానికి నీటి వసతి పైన ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని, ఎవరు కూడా నీటిని వృథా చేయరాదని అన్నారు.

నీటి పొదుపుపై అవగాహన

శ్రీరంగాపూర్ : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తాటిపాముల యూపీఎస్‌లో ఉపాధ్యాయ బృందం నీటి ఆవశ్యకతను వివరిస్తూ.. బ్లాక్ బోర్డుపై చిత్రం వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ముగిసిన ఒకేషనల్ పరీక్షలు

వనపర్తి విద్యావిభాగం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ బ్రిడ్జ్ కోర్సు పరీక్షలు శనివారంతో ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఐదు సెంటర్లలో చివరి రోజు 837 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 793 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని, 44 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి, స్కాలర్స్, జూనియర్ కళాశాల సెంటర్లలో చివరి రోజు పరీక్షలు కొనసాగిన తీరును డీఐఈవో తనిఖీ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నంబావి మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పుద్దమారూర్‌లో కొన్ని రోజుల కిందట కొత్త సురేష్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జూపల్లి అరుణ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలుసుకొని వారి ఉన్నత చదువులకు అవసరమైన సాయం చేస్తానని భరోసా కల్పించారు. చంద్రశేఖర్ యాదవ్, శ్రీను, బిచుపల్లి యాదవ్, బిచ్చన్న పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

పాన్‌గల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని మాందాపూర్‌కి చెందిన శ్రీనుకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరైన రూ.2,600 చెక్కును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు. జయరాములు పాల్గొన్నారు.

మదనాపురం : మండలంలోని అజ్జకొల్లులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణవర్ధన్‌రెడ్డి అందజేశారు. శనివారం గ్రామానికి చెందిన సఫియా బేగంకు రూ. 22,500, నవీన్‌కు రూ.16,500 విలువ చేసే చెక్కులను అందజేశారు. సుదర్శన్‌గౌడ్, రాములు, దేవేంద్రం, కురుమూర్తి, చెన్నారెడ్డి, బ్రహ్మయ్య, ప్రభాకర్, బాలస్వామి పాల్గొన్నారు.

అరెస్టు చేయడం సరికాదు

ఆత్మకూరు, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : అసెంబ్లీ బంద్ పిలుపు లేకపోయినా కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కుతుబ్ ప్రశ్నించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, యూనిస్‌లను శనివారం అరెస్టు చేసి ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ బాలీశ్వర్ రెడ్డి పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వీవోఏలకు అవగాహన

అమరచింత, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య ఏపీఎం కృష్ణవేణి మాట్లాడారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మానవ అభివృద్ధి విభాగం వారు సైబర్ ఆధారిత అక్రమ రవాణా వంటి అంశాలతో పాటు మానవ సేవ రవాణా, లైంగిక వ్యాపారం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలోని వీవోఏలకు అవగాహన కల్పిస్తుందని తెలియజేశారు. ఏపీఎంతో పాటు సీసీ తిరుపతమ్మ, బీసన్న, సీవో నిజాం, కవిత, వీవోఏలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

ఖిల్లాఘణపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సభ్యులు మండలంలోని సోలీపూర్‌లో బస్టాండ్, వ్యాపార సముదాయాల వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. సోలీపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు బాలీశ్వర్ రెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.5,500 ఆర్థిక సాయం అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భిక్షాటన చేసిన డబ్బులతో ఈ నెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

చోరీ కేసులో 14రోజుల రిమాండ్

చిన్నంబావి మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పెద్దమారుర్‌లో గతేడాది నవంబరు 26న గంగన్న ఇంట్లో ఒకటిన్నర గ్రాముల బంగారం, ఆరు జతల పట్టీలు, రూ.45 వేలను ఇంట్లో పెట్టి ఊరికి వెళ్లి తిరిగి వచ్చారు. వారు వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగింది. దీంతో గంగన్న భార్య రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చశారు. శనివారం అదే గ్రామానికి చెందిన శేఖర్‌పై అనుమానంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారణ చేపట్టగా చోరీ చేశానని ఒప్పుకున్నాడు. అతని వద్ద వాటిని రికవరీ చేసుకొని, వనపర్తి జడ్జి ఎదుట హాజరుపరుచగా.. 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ జగన్ మోహన్ తెలిపారు.

పాలిటెక్నిక్ విద్య.. బంగారు భవిష్యత్తుకు బాట



ధ్రువపత్రాలను అందజేస్తున్న ఫుల్లయ్య

పెబ్బేరు, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : పాలిటెక్నిక్ విద్య... బంగారు భవిష్యత్తుకు బాట లాంటిదని పాలిటెక్నిక్ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రెటరి ఫుల్లయ్య అన్నారు. శనివారం పెబ్బేరు బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో వర్చ్యువల్ పద్ధతిలో అకాడమిక్ ఆడిట్ నిర్వహించారు. పాలిటెక్నిక్ ప్రవేశం, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. కళాశాలలోని విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలు, అధ్యాపకుల బోధన పని తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయచంద్ర, అధ్యాపకులు దశరథ్‌నాయక్, రంగస్వామి, సుధా, అనిత, తిరుపతి, అనిల్, చిన్నబాబు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



ర్యాలీగా వెళ్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

వనపర్తి విద్యా విభాగం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పెండింగ్‌లోని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ మాట్లాడారు. విద్యా రంగాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురి చేస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపై చదువులు మానుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జ్ఞానేశ్వర్, పవన్, గణేష్, సాయిచరణ్, నితిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నాయకులు

అమరచింత, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఐదు వార్డుల్లోని దళిత వాడల్లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కేవీపీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లిన కేవీపీఎస్ నాయకులు రెవెన్యూ అధికారులను కలిశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. దళిత వాడలోని సర్వే నెంబర్ 506లో అప్పట్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిని కేటాయించారని అన్నారు. ఆ భూమిని అదే కాలనీకి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి పట్టా భూమి అని చెప్పి, ఎకరా పైచిలుకు కొనుగోలు చేసి వెంచర్ ఏర్పాటు చేశారని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీటీ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, అజయ్, ఎస్‌పి అరుణ్ కుమార్, నాయకులు విజయ్, సేమ్, రవి, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత ప్రేరణపై ఉత్తమ జిల్లాగా వనపర్తి



పురస్కారం అందుకుంటున్న డా.శ్రీనివాసులు

వనపర్తి వైద్యవిభాగం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : టీబీ రహిత సమాజాన్ని నిర్మించడంలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన జిల్లాగా వనపర్తి ఉత్తమ పురస్కారం అందుకుంది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'యస్ వీ కెన్ ఎండ్ టీబీ, కమిట్ ఇన్‌వెస్ట్ డెలివరీ' అనే ప్రేరణాత్మక థీంతో శనివారం హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కళాశాలలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అవారును రిజినల్ డైరెక్టర్ అనురాధ, జాయింట్ డైరెక్టర్ రాజేశం చేతుల మీదుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లె శ్రీనివాసులు, టీబీ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. 100 డేస్ టీబీ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా వనపర్తి జిల్లా ఉత్తమ ప్రదర్శన కనబర్చినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. జిల్లాలోని వైద్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ కార్మికులు, పరిపాలన బృందం అంకితభావానికి ఈ అవార్డు గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. టీబీ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా జిల్లాలోని 574 మంది ఆశ కార్యకర్తలు, 135 మంది ఏఎన్ఎంలు, 25 మంది మేల్ హెల్త్ అసిస్టెంట్లు కలిసి టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీబీపై ఇంటింటికి తిరిగి లక్ష 65 వేల మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. టీబీ వ్యాధిని గుర్తించడం కోసం దేశంలో 345 జిల్లాలను, రాష్ట్రంలో 9 జిల్లాలు సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. కలెక్టర్ సహకారంతోనే అ వార్డు సాధించగలిగామన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం



సమస్యలు తెలుసుకుంటున్న లక్ష్మి

వనపర్తి రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం చేపడుతామని ఐద్వా సంగం జిల్లా కార్యదర్శి లక్ష్మి డిమాండ్ చేశారు. వనపర్తి మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే చేపట్టి మాట్లాడారు. గత పాలకులు కాలనీలో ఇటువంటి సమస్యను పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రేణుక, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాలను విస్మరించారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ జబ్బార్

వీపనగండ్ల, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాలను విస్మరించారని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి బడ్జెట్‌లో ఎలాంటి నిధులను కేటాయించలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జాబ్బర్ విమర్శించారు. శనివారం మండల పరిధిలోని బొల్లారంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎం. కృష్ణయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అంకెలు కేటాయించారు తప్ప.. కేటాయించిన అంకెలు ప్రజల అవసరాలకు అనుగునంగా లేవన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, మహబూబ్‌పాష, రవిప్రసాద్‌గౌడ్, కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్, నిరంజన్, నాగరాజు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న ఉత్తరయ్య

పెద్దమందడి, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార జిల్లా కార్యదర్శి వి. రజిని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఉత్తరయ్య మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలిపారు. ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా కోర్టు పరిసరాల్లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాలు జయప్రదం చేయాలి

వనపర్తి టౌన్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి.. ఉరికొయ్యాలను ముద్దాడిన భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్ వసతిగృహం ఎదుట భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత విద్యార్థులు, యువకులపై ఉందన్నారు. ఆదివారం నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, సంతోష్, ఆదికేశవ, రాము నాయుడు, కళ్యాణ్, కిషోర్, శివ, సురేష్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో అధికారులు



సమస్య అడిగి తెలుసుకుంటున్న రాచాల యుగంధర్ గౌడ్

పెద్దమందడి, మార్చి 22, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో ఆర్టీసీ అధికారులు ఉన్నారని, రైతుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఇటు జిల్లా కేంద్రానికి, అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికీ అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజర్‌ను కలిసి పెద్దమందడికి బస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు. స్పందించిన డీఎం పెద్దమందడి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటస్వామిసాగర్, వనం తిరుపతయ్యయాదవ్, రమేష్‌సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'పది' పరీక్షలు

ఖిల్లాఘణపురం, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో శనివారం రెండో రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. మండలంలో మొత్తం 443 మంది విద్యార్థులకు గాను 441 మంది విద్యార్థులు హిందీ పరీక్ష రాసినట్లు ఎంఈవో జయశంకర్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి, పరీక్ష కేంద్రంలో వెలుతురు గాలి ఉండేలా విద్యార్థులు పరీక్ష రాయడానికి అనుకూలంగా ఫర్నీచర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

గోపాల్‌పేట : మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో శనివారం రెండో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 220 మంది పరీక్ష రాశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 175 మందికి గాను ఒకరు గైర్హాజరయ్యారు.

తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

ఆత్మకూరు : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ బాలికల బాలుర పాఠశాలలను ఫ్లయింగ్ స్క్వాడ్ జయరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. 186 మంది విద్యార్థులకు గాను ఒక్కరు మాత్రమే హాజరు కాలేదని తెలిపారు.

చెరువు ఆనకట్ట పరిశీలన

గోపాల్‌పేట, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని బుద్దారం పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చడానికి గతంలో జీవో రావడంతో చెరువు కట్టను వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం పరిశీలించారు. శనివారం బుద్దారం గ్రామ పంచాయతీ వద్ద రైతులతో మాట్లాడారు. త్వరలో వంద్రు పనులు ప్రారంభమవుతాయని, ప్రస్తుతం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో 110 ఎకరాలు మునిగి ఉందని, బఫర్ జోన్ ఇంకా 100 ఎకరాలు అవసరం ఉందన్నారు. అనంతరం వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం అక్కడి నుంచి బుద్దారం గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గోపాల్‌పేట తహసీల్దార్ తిలక్ రెడ్డిని దేవాదాయ శాఖ వారు శాలువాతో సన్మానించారు. ఆర్ఐ యాదయ్య, ఎస్‌డీసీఎఫ్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

పాన్‌గల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : కేతేపల్లికి చెందిన చెన్నమ్మను 2012 సంవత్సరంలో జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని కోనేరుకి చెందిన భాస్కర్‌కు ఇచ్చి వివాహం చేశారు. భాస్కర్ తాగుడుకు బానిసై తరచూ వేధిస్తున్నాడని, అధిక వరకట్నం తీసుకురావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

రైస్ మిల్లులో తనిఖీలు

మదనాపురం : మండలంలోని లక్ష్మి వేంకటేశ్వర రైస్ మిల్లులో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. మిల్లులో 2022-23 సంవత్సరానికి చెందిన సుమారు 80 వేల వడ్ల సంచులు లేనట్లు గుర్తించారు. పంచనామా నిర్వహించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాశీనాథ్, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఐటీ టవర్ నిర్మాణానికి సర్వే చేయాలి



టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి పర్యవేక్షిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి రూరల్, మార్చి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదివరకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.